విశ్వాసానికి హనుమంతుడు ప్రతీక: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: శ్రీరామచంద్రుడి పాదదాసుడు హనుమంతుడు విశ్వాసానికి, నమ్మకానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో ఆదివా రం నిర్వహించిన హనుమజ్జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధిబలం, శారీరక బలానికి ఆంజనేయుడు ప్రతిరూపమన్నారు. హనుమాన్ శోభాయాత్రంలో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్నీ ఉండి కూడా అశాం తితో అలమటిస్తున్న ఆధునిక మానవత్వానికి, అధ్యాత్మిక మార్గమొక్కటే మనశ్శాంతిని ప్రసాదిస్తుందన్నారు. శోభా యాత్రలో ఈవో ముకుంద రెడ్డి, చైర్మన్ రాఘవేంద్రప్రసాద్, రామాంజనేయరెడ్డి, చక్రపాణిరెడ్డి, ఓబులరెడ్డి, యోగీశ్వరరెడ్డి, రామలింగారెడ్డి, రామచంద్రా రెడ్డి, కేసరి స్వామి, తేజ, అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న, ఈశ్వరయ్య, కేశవ పాల్గొన్నారు.

పెదవే పలికిన మాటల్లోనే తీయని మాటే అమ్మ

విశాలాంధ్ర-పులివెందుల: మాతృదినోత్సవం రోజున పెదవే పలికిన మాటల్లోనే తీయని మాటే అమ్మ అన్న పాట గురుస్తుంది. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం మాతృదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కనిపెంచిన తల్లి గొప్పతనాన్ని గుర్తుకు తెచ్చుకోవడం కోసం ప్రతి ఏటా మేనెల రెండో ఆదివారం అంతర్జాతీయ మాతృది నోత్సం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మదర్ ఆఫ్ గాడ్స్‌గా పిలువబడే రియా దేవతకు నివాళి అర్పించే నేపథ్యంలో ఈ ఉత్సవాన్ని మొదటసారి గ్రీస్ దేశంలో నిర్వహించినట్లు తెలుస్తోంది. తల్లులు మనల ను పోషించడంలో మార్గ నిర్దేశం చేయడంలో, వ్యక్తులుగా తీర్చిదిద్దడం లో అసాధారణ పాత్ర పోషిస్తారు. వారు నిస్వార్థంగా మన శ్రేయస్సు, ఆనందం కోసం తనను వారు అంకితమవుతారు. సగటు మనిషి జీవితంపై అరమిమితమైన ప్రభావాన్ని ప్రతిబింబించే రోజు వాటిని మనం ఆదరించాల్సి ఉంది. మన హృదయాలల్లో ప్రత్యేక స్థానం కలిగి ఉన్న గొప్ప మహిళల సార్థకతను స్మరించుకుందాం. శాశ్వత అనుబంధానికి నిదర్శనంగా నిలుద్దాం.

ఇంగ్లీష్‌లో పట్టుసాధిస్తే అంతర్జాతీయంగా విద్యార్థులు రాణిస్తారు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాల యంలో ఏడవ రోజున విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను సత్యవతి తెలిపారు. ఆంగ్లభాష యొక్క ఆవశ్యకత ప్రతి వ్యక్తికీ నిజ జీవితంలో భాగం. ప్రస్తుతం దీని అవసరం అన్ని వ్యవస్థల లో అత్యవసరం అయింది అని ఆంగ్లభాషను సులభంగా నేర్చుకోవటానికి స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఏ భాషలో నైనా తరుచుగా వాడే ముఖ్యమైన చిన్న పదాలు ఉంటాయి వాటిపై సంపూర్ణ అవగాహన సాధించడం ద్వారా ఇంగ్లీష్ భాషను సులభంగా నేర్చుకోవొచ్చు సత్యవతి తెలిపారు. 30 రోజుల పాటు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఉంటాయని డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్స్ సురేష్, సుబ్రమణ్యం, నవాబ్‌జాన్, జేమ్స్, సిబ్బంది, రామ్‌ప్రతాప్, సుబ్బమ్మ, హరికృష్ణ, నాగలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి ఆటలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం సమ్మర్ క్యాంపులో భాగంగా క్యారమ్‌బోర్డు ద్వారా సుమారు 25 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆట నేర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు జగన్నాథం, కృష్ణచైతన్య పాఠశాల ఉపాధ్యాయురాలు లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడంలో క్యారమ్‌బోర్డు, చెస్ వంటి ఆటలు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. పుస్తకపఠనంతో పాటు మెదడుకు మేతలాంటి పలు ఆటలు మానసిక ఉల్లాసానికి కారణమవుతాయన్నారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఎన్.ఉమాదేవి పాల్గొన్నారు.

అభిమాని విందులో అజయ్ రెడ్డి

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల పరిధిలోని మాచిరెడ్డి గారిపల్లి పంచాయతీలోని చిన్నబిడికికి చెందిన ఓ వీరాభిమాని ఫారెస్టు శాఖ అధికారి ప్రసాద్ నాయక్ విందుకు ఆహ్వానించడంతో రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, రెడ్డిచర్ల ధనుంజయ, సుబ్బరామ నాయక్ మునిస్వామి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో ఘనంగా హనుమజయంతి వేడుకలు

విశాలాంధ్ర - చెన్నూరు : మండల కేంద్రమైన చెన్నూరు బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ హనుమజ్జయంతి వేడుకలను ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఐదు గంటలకు సుప్రభాత సేవ, ఐదు గంటల 30 నిమిషాలకు మూలవిరాట్ విగ్రహానికి అభిషేక పూజలు, అలాగే అలంకరణలు వేద పండితులచే నిర్వహించడం జరిగింది. 8 గంటల నుంచి భక్తుల కోసం సర్వ దర్శనం ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటలకు హనుమ జయంతి సందర్భంగా భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని సందర్శించే భక్తులకు, గ్రామస్తులకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాలలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం నాలుగు గంటల నుంచి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా బుద్దాయపల్లి వద్ద అభయాంజనేయ స్వామి ఆలయంలో జయంతి సందర్భంగా ఆలయ నిర్వహకులు ప్రత్యేక పూజలు గావించారు.

'అమ్మ'కు వందనం

- మాతృమూర్తి రుణం ఎలా తీర్చగలం
- ఆకట్టుకున్న కానిస్టేబుల్ జయంతి కవిత
- ఘనంగా మాతృదినోత్సవం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సృష్టిలో ఎన్నో వింతలు, విశేషాలు, అద్భుతాలు. వాటన్నింటినీ మించిన అద్భుతమే అమ్మ. నిర్వచించడానికి పదాలు సరిపోని అపురూపం అమ్మ. తిథులు మారినా.. యుగాలు గడిచినా తరిగిపోని కమ్మదనం అమ్మ. కాళ్లతో తన్నుతున్నా..నవమాసాలు మోసి కని పెంచే దైవం అమ్మ. బిడ్డలు తప్పు చేసినా కడుపులో దాచుకొనే మానవతారూపం. సృష్టి ఉన్నంత వరకు నిలిచి ఉండే అపురూప అద్భుతం అమ్మే. అంతర్జాతీయ మాతృమూర్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్లలో వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ప్రవృత్తిగా రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తున్న జయంతి కలం నుండి జాలువారిన ఓ కవిత ఈ ప్రాంతవాసులను ఆకట్టుకుంది. జయంతి అక్షరమాలలో..అమ్మ రెండు అక్షరాల పదం ఆ పిలుపులో ఎంతో తీయదనం ఉంది. ఆ అంటే అనురాగం ! మ అంటే మమకారం ! ఈ రెండూ కలబోసిన అమ్మను..తన ప్రతిరూపంగా మనకు ఇచ్చాడు ఆ పరమాత్ముడు..సృష్టికి మూలం అమ్మ, పునర్జన్మలాంటి పురిటి నొప్పులను తన పంటి బిగువున భరిస్తూ..తన బిడ్డకు జన్మనిస్తుంది. పుట్టిన తన బిడ్డను చూసుకొని తను పడిన బాధనంతా మరిచి ఆనంద భాష్పాలతో ప్రేమగా తన గుండెకు హత్తుకుంటుంది. తన బిడ్డ ఆకలితో ఏడ్చినా నిద్రలో ఉలిక్కిపడినా తను తల్లడిల్లుతుంది.. తనబిడ్డకు చందమామను చూపిస్తూ ప్రేమగా గోరుముద్దలు తినిపిస్తుంది.. తనబిడ్డను లాలించి పాలించి ప్రేమగా జోకొడు తూ నిద్రపుచ్చుతుంది..తన ఒడిలో కూర్చోబెట్టుకొని మంచిచెడులను వివరి స్తుంది. తన బిడ్డకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ తనను పెంచి పెద్దచేసి తీర్చిదిద్దు తుంది..ఇంత చేస్తున్న అమ్మకు ఏమిచ్చి తన రుణం తీర్చుకోగలం..అంటూ జయం తి వ్రాసిన కవిత ఎంతో ఆలోచింపచేస్తోంది. ప్రస్తుత సమాజంలో మాతృమూర్తుల ను సైతం అనాథాశ్రమాలకు అంకితం చేస్తున్న కలికాలంలో ఇలాంటి కవితలు సమాజానికి ఉపయుక్తంగా దోహదపడతాయని చెప్పడంలోఎలాంటి అతిశయోక్తి లేదు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అభివృద్ధిని గాలికి వదిలేసిందని, రాష్ట్రాభివృద్ధి జరిగి ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే అది మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మౌలానా ఆజాద్ వీధి-1 లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు. అపద్ధపు వాగ్దానాలు చెప్పి వైకాపా అధికారం లోకి వచ్చిందని అన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం లోకి వచ్చి కక్షపూరి త రాజకీయం చేస్తున్నారని అన్నారు. రోజుకొక ప్రజా విధానాలతో ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని అన్నారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగ, జే-ట్యాక్స్ భయంతో కంపెనీలు పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, వినోద్‌కుమార్, డీసీఎస్ఆర్ దాదాపీర్, వెలవలి జాకీర్, టీడీపీ నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

రిమాండ్ ముద్దాయికి అస్వస్థత

విశాలాంధ్ర - కమలాపురం : ఓ వ్యక్తి హత్య కేసులో అరెస్టు (అనుమానపు) అయిన తెలుగుదేశం నియోజకవర్గ కాపు ప్రచార నాయకుడు దాది రామయ్యకు తీవ్ర అస్వస్థతకు గురైనట్లు కమలాపురం సబ్ జైలు పరిరక్షణ అధికారి డి. గంగాధర్ తెలిపారు. సిబ్బంది తెలిపిన సమాచారం మేరకు రిమాండ్ ముద్దాయికి కొద్దిగా అస్వస్థకు గురయ్యారని ఈ విషయం తెలుసుకొని సబ్ జైల్ సిబ్బంది స్థానిక కమలాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు అక్కడ వైద్య పైసలు నిర్వహించి కడప రిమ్స్ రెఫర్ చేసిన వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆరోగ్య కేంద్రం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ఆ ఎమ్మెల్యే ఒత్తిడితో సంబంధంలేని కేసులో అక్రమంగా ఇరికించిన తెలుగుదేశం కాపు ప్రచార నాయకుడు దాది రామయ్య పోలీసులు ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మా కాపు ప్రచార నాయకుడు దాది రామయ్యలను అక్రమంగా అరెస్టు చేయవద్దని అతని ఆ కేసులో పెట్టవద్దని పలుమార్లు జిల్లా ఎస్పీ కి తెలియజేశామన్నారు. దాది రామయ్యకు ఏమైనా జరిగితే దాని పూర్తి బాధ్యత ఆ ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ కమలాపురం సిఐలదే బాధ్యత అని అన్నారు. కాపు ప్రచార నాయకుడు దాదిరామయ్యకు గుండెకి సంబంధిత బైపాస్ సర్జరీ చేయించుకున్న రామయ్యను కేసులో అక్రమంగా కేసులో ఉంచారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి అన్నారు. అంతకుముందే దాది రామయ్య ను ఆరోగ్య కేంద్రం నందున పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, మాజీ ఉప ఎంపీపీ వాసుదేవ రెడ్డి, జంపాల నరసింహారెడ్డి, కంకర సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాతమ్మ తల్లిని దర్శించుకున్న తంబేళ్ళ వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా సాతుపల్లెలో కొలువైన మాతమ్మ తల్లిని ఆదివారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబే ళ్ళ వేణుగోపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించారు. అనంతరం మాతమ్మ జాతర సందర్భంగా ఆలయానికి తమ వంతు సహాయంగా 5 లక్షల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో జాతర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతర మహోత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ కో ఆప్షన్ మాతృమూర్తికి అజయ్‌రెడ్డి నివాళులు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేం ద్రంలోని శారదా స్కూల్ వీధిలోని మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ షేక్.ఇర్ఫాన్ (పండు) మాతృమూర్తితో పాటు షేక్ సైఫుల్లల పార్థివదేహాలకు రాజంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి యర్రపురెడ్డి ఆరంరెడ్డి, రెడ్డిచర్ల ధనుంజయలు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు మునిస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నంద లూరు జిల్లా పరిష త్ హైస్కూల్ నందు 1981-82 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు, గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు పలకరిం చుకొని, జరిగిన కాలాన్ని జ్ఞాపకం చేసుకుంటూ, ఆనాటి ఉపాధ్యాయు లు కుళాయి రెడ్డి, తెలుగు పండిట్లు వెంకట రెడ్డి, హనుమంత్ రావ్, చెంచునాగయ్య, సైన్స్ టీచర్ కృష్ణయ్య, హిందీ టీచర్ సాంబయ్యకు, ఘనంగా పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విజయవాడ, కువైట్ నుండి పూర్వ విద్యార్థులు హాజరవడం జరిగింది.

ఉగ్రవాదాన్ని తీవ్రవాదాన్ని ప్రోత్సహించేది కాంగ్రెస్సే

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన మరుసటి రోజే మన శత్రుదేశం అయిన పాకిస్తాన్ జెండా బెంగళూరులో ఎగరవేయడం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిని తెలియజేస్తుందని కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు ఉట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి దేశంలో ఎక్కడా కూడా ఉగ్రవాద దాడులు, తీవ్రవాద దాడులు,, బాంబు పేలుళ్లు జరగడం లేదని అన్నాడు. దేశ భద్రత విషయంలో భారతీయ జనతా పార్టీ చాలా కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. గతంలో జరిగిన ముంబై పేలుళ్లు, పార్లమెంట్ మీద దాడి, గోకుల్ చాట్ వద్ద పేలుళ్లు, హైదరాబాద్ బాంబు పేలుళ్లు మొదలగు అనేక పేలుళ్లు కాంగ్రెస్ హయాంలో జరిగినవే. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచిన మరుసటిరోజే బెంగళూరు నడిబొడ్డున మన శత్రుదేశం అయిన పాకిస్తాన్ జెండా ఎగురవేయడం చాలా దారుణం అన్నారు. పాకిస్తాన్ జెండా భారతదేశంలో ఎగరడం భారతదేశ సమగ్రతకు, భద్రతకు చాలా ప్రమాదకరమని, ఈ సంఘటనను ప్రతి ఒక్క భారతీయుడు తీవ్రంగా ఖండించాలని ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు పల్లంశెట్టి పందరి, మండల ప్రధాన కార్యదర్శి వంకదారి జయరాం, మండల కార్యదర్శి డి చెన్నకేశవులు, బిజెపి మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ సుభాన్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు జింక బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు యువగళం పాదయాత్రకు సంఘీభావంగా పాదయాత్ర

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా యువగళం పాదయాత్రకు సంఘీభావంగా సోమవారం మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు మాజీ ఎమ్మెల్యేయ రమేష్‌కుమార్‌రెడ్డితో కలిసి పాదయాత్ర చేపట్టనున్నారు. ఉదయం 9గంటలకు రాయచోటి రింగురోడ్డు అన్నమయ్య సర్కిల్(కలెక్టర్ ఆఫీస్)దగ్గర నుండి మాసాపేట, ఠాణా సర్కిల్, బంగ్లా సర్కిల్ ,చెక్ పోస్ట్ మీదుగా,మదనపల్లి రోడ్డు నుండి బస్టాండ్ వరకు మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబులు చేస్తున్న పాదయాత్రలో రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా ముగిసిన వజ్రాల సుంకలమ్మ దేవత తిరణాల

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక చెరుకట్ట వద్ద వెలిసిన శ్రీ వజ్రాల సుంకలమ్మ దేవత తిరణాల ఈనెల శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు సుంకులమ్మ తల్లి తిరుణాల ఘనంగా కొనసాగింది. ఆలయ నిర్వాహకులు వేద పండితులు తెల్లవారుజామున అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో పూజ పునస్కారాలు ప్రారంభిస్తారన్నారు. తిరుణాల సందర్భంగా జూనియర్ కేటగిరి సంబంధిత ఎద్దులు బండలాగుడు పోటీలతో పాటు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు విజేతలకు నగదు బహుమతులు ఆలయ నిర్వహకులు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అందజేశారు. ఆదివారం సీనియర్ విభాగం ఎడ్ల బండలాగుడు పోటీలను ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ దుర్గాయపల్లి మల్లికార్జున్ రెడ్డి ఆలయ నిర్వాహకులు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎడ్లు బండలాగుడు పోటీలను ప్రారంభించారు. అంతకుముందే ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ దుర్గాయపల్లె మల్లికార్జున్ రెడ్డి కమలాపురం మాజీ శాసనసభ్యుడు జి వీర శివారెడ్డి, తనయుడు మాజీ డిసిసి బ్యాంక్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. ఆలయ సాంప్రదాయబద్ధంగా ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం అతిథులుగా హాజరైన వారు అమ్మవారిని దర్శించుకున్నారు. తిరుణాల సందర్భంగా సీనియర్ కేటగిరి సంబంధిత ఎద్లు బండ్లలాగుడు పోటీలు సందర్శించేందుకు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేల్, మైదుకూరు, కడప, ఆళ్లగడ్డ, కర్నూలు, అన్నమయ్య జిల్లా నగరంలోని పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కాయకర్పూరం సమర్పించారు. నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుణాల సందర్భంగా మొదటి బహుమతులు రూ.1.50.000 శక్తి గ్రూప్ పరిశ్రమ (కంపెనీ) అధినేత చవ్వా రెడ్డి రామ సుబ్బారెడ్డి శక్తి ఇంజనీరింగ్ పరిశ్రమ భాగస్వామి యన్ రహమతుల్లా రెండో బహుమతి రూ 1.00.000 తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం చెందిన కేపిఆర్ కన్‌స్ట్రక్షన్ కట్ట పున్నారావు మూడో బహుమతి రూ. 75000 హైదరాబాద్ నగరం రైల్వే గుప్తదారుడు వి సత్యనారాయణ నాలుగో బహుమతి రూ.50,000 కడప జిల్లా బద్వేల్ నగరం చెందిన మరం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఎస్‌వి కన్‌స్ట్రన్ ఐదో బహుమతి రూ.25000 కమలాపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సి ఎస్ నారాయణ రెడ్డి ఆరో బహుమతి రూ 15000 కమలాపురం కే అప్పాయిపల్లె బోయిళ్ళ శివశంకర్ రెడ్డిలు నగదు బహుమతి నా ఎడ్ల యజమానులకు నగదుబహుమతి తోపాటు ఆలయ సంబంధిత జ్ఞాపిక బహుమతిని అందజేశారు. సాయంత్రం నగర పురవీధుల్లో సుంకలమ్మ తల్లి ఊరేగింపు కోలాటం నిర్వహించగా భక్తులను ఆకట్టుకుంది.

గిరిజన సమాఖ్య మూడవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు

రాయచోటి లో జూన్ 27 నుండి 30వ తేదీ వరకు జరిగే ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అన్నమయ్యజిల్లా రాయచోటిలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు పాత్రికేయుల సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మరియు సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య గిరిజన సమస్యలపై గిరిజన హక్కుల కోసం పాలక పక్షాల పైన నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నదని ఈ తరంలో రాష్ట్ర మూడవ మహాసభలు నాలుగు రోజులపాటు నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటి పట్టణంలో జరగనున్నాయని ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాల నుండి పెద్ద ఎత్తున గిరిజనులు వేలాదిగా తంద్రి వస్తున్నారని, రోజురోజుకు గిరిజన బాలికలపై అత్యాచారాలు పెరుగుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న అడవి బిడ్డల ఆక్రందనలు రోజురోజుకు మరింత పెరిగిపోతున్నాయని రాయచోటికి కూతవేటు దూరంలో ఉన్న కదిరి మదనపల్లి రాజంపేట రైల్వే కోడూర్ ప్రాంతాల నుంచి గిరిజన బిడ్డలకు ఉపాధి అవకాశాలు లేక విదేశాలకు వలసలు పోయే పరిస్థితి ఉందని.. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన స్థితిగతులను అధ్యయనం చేసి అభివృద్ధి బాటలో నడపడానికి కావలసిన వనరులను సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు మూడే శంకర్ నాయక్, గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శి రంగారెడ్డి, శివరామకృష్ణదేవరా, మహిళా సమైక్య నాయకురాలు సుమిత్రమ్మ, భవన కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : రాజంపేట నియో జకవర్గము ఇంచార్జ్ బత్యాల చెంగల రాయుడు ఆదేశాల మేరకు ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు రాచగుడిపల్లి పంచాయతీలో ఆదివారం రాచపల్లి, నందానగర్, సీతాపురం, రాచగూడపల్లిలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వైకాపాలనలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యల మీద నిత్యవసర వస్తువులు ధరల పెరుగుదల మీద అలాగే మండలంలో వైసీపీ నాయకుల భూ కబ్జాల గురించి ప్రజలకు వివరించారు. అడ్డగోలు గా నిత్యవసర వస్తువులు, మద్యపానము, మాదకద్రవ్యాల సమస్య కుంటుబడిన అభివృద్ధి, ఇసుక మాఫియా, తాగునీటి సమస్య, మహిళలపై భద్రత, కరెంటు సమస్య, దుర్భరమైన రోడ్లు, నిధుల దుర్వినియోగము, నిలకడలేని రాజకీయాలు, రాజధాని, రైతు సమస్యలు, గిట్టుబాటు ధరలు, పింఛన్ కోత వీటిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల టీడీపీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, రాజంపేట నియోజకవర్గపు అసెంబ్లీ బీసీ సెల్ అధ్యక్షుడు ఎం.వి. రమణ, మండల ఉపాధ్యక్షుడు మౌలాలి, యూనిట్ ఇంచార్జ్ ఉన్నం కిరణ్ కుమార్, ఐటిడిపి నియోజకవర్గపు అధ్యక్షుడు ఎం.హరిప్రసాద్, ఒంటిమిట్ట గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిళ్ళ రామకృష్ణయ్య, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఆలూరు వెంకటసుబ్బయ్య, మాధవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు నామాల వెంకటసుబ్బయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మండల అవసాని శివశంకర్, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబయ్య, బూత్ కమిటీ కన్వీనర్ సీతాపురం రాజా, సుబ్బరాయుడు, గిరి, పీరయ్య, వెంకటరమణ శెట్టి, పుల్ల య్య, ఓబయ్య, నారాయణ, లక్ష్మీ నరసయ్య, యాగాల సుబ్బన్న, కె.సుధాకర్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా కురుబ సంఘం కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: నేడు అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి నందు సుధాకర్ కళ్యాణ మండపంలో రాష్ట్ర కురువ సంఘం పర్యవేక్షణలో అన్నమయ్య జిల్లా కురువ సంఘ మరియు మహిళా సంఘ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ సంఘ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు మరియు ఉపాధ్యక్షులు లైన్ నాగేశ్వరరావుల పర్యవేక్షణలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా రవిశంకర్ కార్యదర్శిగా, పీలేరు వాస్తవ్యులు సహదేవ, కోశాధికారిగా మంగిరి రమణయ్య లు ఎంపిక కాగా మహిళా జిల్లా అధ్యక్షులుగా మదనపల్లి వాస్తవ్యులు జబ్బల కళావతి జిల్లా మహిళా కార్యదర్శిగా వర లక్ష్మి లు ఎంపిక చేశారు. ఉద్యోగ సంఘ అధ్యక్షులు గా మురళి ఎంపిక కబడ్డారు. వీరు రెండు సంవత్సరాల కాలం పరిమితి ఉంటుంది రెండు సంవత్సరాల కాలంలో కురుబల అభ్యున్నతికి ఎదుగుదలకు విద్యాపరంగా ప్రోత్సాహాన్ని అందించేందుకు కృషి చేయాలని తెలియజేశారు అలానే ఈ కార్యక్రమంలో రాయచోటి రాజంపేట, పీలేరు, మదనపల్లి ,తంబల్లాపల్లి నియోజకవర్గంలోని కురుబలు పాల్గొని ఈ కార్యక్రమంలో పై వారిని ఎంపిక చేసుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్డన్న, ఆర్ వి రమణ, చౌడయ్య, నాగరాజ, ఈశ్వరయ్య, మోక్షిత్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



ప్రజా ఉద్యమాల్లో అందరూ భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజా ఉద్యమాల్లో మరోసారి అందరూ భాగస్వాములు కావాలని నాటి చైతన్య స్ఫూర్తి తో నడుం బిగించాలని వామపక్ష పార్టీల సీనియర్ నాయకులు వెల్లడించారు. హేతు వాది, కార్మిక సంఘం నాయకులు సిఆర్వీ ప్రసాద్, డబ్ల్యూ రాముల ఆధ్వర్యంలో ఆదివారం నగరం లోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో "వామపక్ష పార్టీలు సీనియర్ నాయకుల ఆత్మీయ సమావేశం" జరిగింది. ఇందులో పలువురు పాతతరం ఉద్యమ నేతలు హాజరై మాట్లాడారు. గతంలో వారు చేసిన ఉద్యమాలు ఆనాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్య పరిచి వామపక్ష భావాలను ప్రజల ముందుకు తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశంలో నేటి సామాజిక, రాజకీయ పరిస్థితులు దారుణంగా ఉన్నాయని మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడు కోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సిఆర్వీ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాలు స్తబ్దత గా ఉన్న నేపథ్యంలో మరో సారి ఎర్రజెండాయే అజెండా గా ప్రజా సమస్యలపై పోరాలు చేసేందుకు అందరినీ సమాయత్తం చేసి పాతతరం నేతల ఉద్యమ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారి సలహాలు, సూచనలతో ముందుకెళ్ళేందుకు శ్రీ కారం చుట్టామని తెలిపారు. అనంతరం నాటి పాతతరం నాయకులు పుల్లారెడ్డి, వెంకటాద్రి, లింగమూర్తి, శివాజీ, చెన్నకేశవ రెడ్డిలకు సన్మానం చేశారు. ఈ సమావేశంలో రిటైర్డ్ జడ్జి ఇస్మాయిల్, జైలు సూపరింటెండెంట్ ఫణి రాజు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ రామ్ గోపాల్,డాక్టర్ ఓబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు మామిడి మురళీ మోహన్, ప్రసాద్ రెడ్డి, చెన్నకేశవ రెడ్డి, వారాధి జోసెఫ్, సావంత్ సుధాకర్, బి నారాయణ రెడ్డి, భగవాన్ రెడ్డి, సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు గాలి చంద్ర, జి. చంద్ర శేఖర్, భాస్కర్, వెంకటశివ, మద్దిలేటి, గంగా సురేష్, మనోహర్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వామపక్ష నేతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు

విశాలాంధ్ర-పులివెందుల రూరల్: కర్నాకట అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఆ పార్టీ శ్రేణులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. రాహుల్‌గాంధీ జిందాబాద్ అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ నిరంకుశ పాలనకు కన్నడిగులు స్వస్తిపలికారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని కర్నాటక ఓటర్లు గద్దె దింపారన్నారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో పాదయాత్రకు కర్నాకట ఓటర్లు స్వాగతించారన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వానికి ఎదురుగాలి వీస్తోందని, రాబోవు ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్‌పార్టీ అత్యధిక స్థానాలు కైవశం చేసుకుంటుందని శ్రీనివాసరెడ్డి ధీమావ్యక్తంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపాల్‌రెడ్డి, శ్రీకాంత్, మహేంద్ర విశేష సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పులివెందుల రూరల్: వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయశాఖ అధికారి కృష్ణకిశోర్ రెడ్డి కోరారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం వేసవి శిబిరాలను పురస్కరించుకుని నీతికథలు చెప్పడం, పుస్తక పఠనం, చిత్రలేఖనం పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణకిశోర్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల కారణంగా గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రాథమికదశలోనే గ్రంథాలయాలకు వెళ్లడం అలవరచుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. గ్రంథాల యాలు అనేక ప్రయోజనాలు కలిగిస్తాయన్నారు. కావున గ్రంథాలయ శిబిరాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకో వాలని ఆయన విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్‌రెడ్డి, ఓబులేసు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు అమ్మను గౌరవించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అమ్మను ప్రతి ఒక్కరు గౌరవించాలి అమ్మ ఆశీస్సులతో ఎంతైనా ఎదగొచ్చును అని కడప టిడిపి సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య ఆదివారము ఉదయం మదర్స్ డే సందర్భంగా వారి కార్యాలయం నందు మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మని మించిన దైవం లేదని బిడ్డ ఆకలితో ఉంటే బిడ్డకు ఆకలి తీర్చేందుకు అడుక్కొని వచ్చి బిడ్డ ఆకలి తీరుస్తుందని అదే అమ్మ గొప్పతనం అమ్మకు ముసలి తనము వచ్చినప్పుడు అమ్మకు సేవ చేసుకుంటే స్వర్గంలో స్థానం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి అబ్దుల్ రాయల్ కరిముల్లా, పెద్దలు పి ఉస్మాన్ ఖాన్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, డివిజన్ ఇంచార్జీలు కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి, బాదుల్లా, ఐటిడిపి ఉపాధ్యక్షులు అజంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

పుష్పగిరిలో కడపజిల్లా జడ్జి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - వల్లూరు : పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరి నందు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో కడప జిల్లా జడ్జి వి.శ్రీనివాస్ ఆంజనేయమూర్తి దంపతులు ఆదివారం దర్శిం చుకున్నారు. ఆలయం ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో న్యాయమూర్తి దంపతులకు స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. జడ్జి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు టీడీపీ విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-పులివెందుల రూరల్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనాయకుడు నారా లోకేష్ యువత భవిత కోసం చేపట్టిన యువగళం పాదయాత్ర మే15 సోమవారం రోజున దిగ్విజయంగా వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పులివెందుల పట్టణంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్గీయులు వెల్లడించారు. ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నట్లు వారు వెల్లడించారు. కావున పార్టీ ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ సభ్యులందరు అచ్చవెల్లి గంగమ్మ గుడి నుండి పులివెందుల టౌన్ వేంకటేశ్వర స్వామి గుడి వరకు మన నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి చేపట్టే 10 కిలోమీటర్ల పాదయాత్రలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

రాజమార్గంలో మద్యం అక్రమ అమ్మకాలు

షాపుల నుండే నల్లబజారుకు - దోచుకుంటున్న దళారులు
జువారీసమీప గ్రామాల్లో మద్యం అమ్మకాలు- స్పందించని అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సంపూర్ణ మద్యపాన నిషేధానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దశలవారీగా మద్యం అమ్మకాలను తగ్గిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. మహాత్మాగాంధీ ఆశించిన తరహాలో మద్య రహిత సమాజాన్ని ప్రతిఒక్కరు స్వాగతించాల్సిందే..సాధ్యాసాధ్యాలను కాసేపు పక్కకు నెడితే..రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందే చెప్పినట్లు మద్యం ప్రియులకు నిజంగానే ఇప్పుడు చుక్కలు కనిపిస్తున్నాయి. కానీ ప్రభుత్వం ఊహించని విధంగా దళారులు నేడు మద్యం విక్రయాలను తమ గుప్పిట్లోకి తీసుకుంటున్నారు. షాపుల నిర్వహన ప్రభుత్వ చేతుల్లోనే ఉన్నా..షాపుల్లో పనిచేసే కొందరు మద్యం అమ్మకాలను కొనసాగిస్తున్న తీరుపై నిఘా కొరవడడంతో దళారుల చేతుల్లోకి సీసాలు రాజమార్గంలోనే చేరిపోతున్నాయి. పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్లలో నాలుగు మద్యం షాపులు ఉన్నాయి. ఉదయం 11 గంటల వరకు మద్యంషాపులు తెరవని సమయంలో తెల్లవారుజామున 5 గంటల నుండి ఈ అక్రమ అమ్మకాల తంతు కొనసాగుతుంది. ముఖ్యంగా జువారి సిమెంటు పరిశ్రమకు అతి సమీపంలోని గ్రామాల్లో ఈ వ్యవహారం జోరుగా నడుస్తున్నట్లు సమాచారం. ఇక్కడి షాపులలోపనిచేస్తున్న కొందరు సిబ్బంది చేతివాటం కనిపిస్తోంది. తలుపులు తెరవగానే మద్యం ప్రియులకు ఇష్టమైన బ్రాండ్ల మద్యం సీసాలను దాచిఉంచడమో, బయటకి తరలించడం తాము ఏర్పాటు చేసుకున్న మనుషుల ద్వారా తరలించడం జరుగుతుంది. జువారి సమీప గ్రామాల్లోని ఓ వ్యక్తి ఆయా ప్రాంతాల్లో వీటిని అధిక ధరతో అమ్ముతున్నట్లు సమాచారం. అంతేకాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా లారీల ద్వారా ఇక్కడికి మద్యం బాటిళ్లు రావడం పరిపాటిగా మారింది. అలా తెచ్చిన వారు మద్యం ప్రియులకు ఫోన్‌లు చేసి ఇంటి వద్దకు మద్యం బాటిళ్లను చేర్చి సొమ్ముచేసుకుంటున్నట్లు తెలుస్తోంది. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మద్యం ధరలు తక్కువగా ఉండడంతో ఇక్కడ రెట్టింపు ధరకు అమ్ముడవుతున్నట్లు సమాచారం. ఇలాగే బహిరంగంగానే మద్యం విక్రయాలు అక్రమంగా కొనసాగుతున్నా స్పందించేవారు కరువయ్యారు. సంబందిత అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో కొన్ని దుకాణాల్లోని కొందరు వర్కర్లు, బయటి దళారులుమద్యం ప్రియులను ఆర్థికంగా దోచుకుంటున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆశయం ఎలా నెరవేరుతుందో ఉన్నతాధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది. ఇలా మద్యం విక్రయాల్లో అక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి విచారణ జరపాల్సిఉంది. ప్రభుత్వ ఆలోచన, ఆశయాన్ని కొందరు సిబ్బంది, దళారులు ఆదాయమార్గంగా మార్చుకోవడం దేనికి సంకేతం..ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని కోగటం గ్రామ సమీపంలోని కుంట ఆంజనేయ స్వామి ఎర్రగుడిపాడు అభయహస్త ఆంజనేయ స్వామి నగరం లోని పిచ్చ ఆంజనే యస్వామి ఆలయాలలో వేద పండితులు ఆంజనేయ స్వామి ప్రత్యేక అలంకరణతో పూజ పునస్కారాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలలో భాగంగా మండలం విభరాపురం గ్రామం ఎస్సీ కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్ శర్మ ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆలయ నిర్వాహకులు పూలదండలు శాలవాలతో బ్యాండు భజంత్రీ తాళం మేళలతో తెలుగుదేశం మాజీ రాష్ట్ర కార్యదర్శి కాశిభట్ల సాయినాథ్ శర్మకు స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకుని పూజల్లో నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. భక్తులందరికీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి భజన బృందం, దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. హనుమాన్ జయంతి సందర్భంగా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, వైఎం రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

కర్నాటక ఫలితాలతోనైనా మోదీకి కనువిప్పు కలగాలి: డాక్టరు కుంచం



విశాలాంధ్ర-పులివెందుల: కర్నాటక ఫలితాలతోనైనా ప్రధాని మోదీకి కనువిప్పు కలగాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టరు కుంచం వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంకుశ వైఖరి అవలంబిస్తున్న మోదీకి కర్నాటక ఓటర్లు బాగా బుద్ధిచెప్పారన్నారు. మతోన్మాదశక్తులను ప్రేరేపించే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరించడం వల్లనే కన్నడిగులు ఆ రాష్ట్ర అధికారపార్టీకి చరమగీతం పాడారన్నారు. ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు మోదీ అండగా నిలవడం దేశ ప్రజలకు ఏమాత్రం ఇష్టంలేదన్నారు. దక్షిణ భారతదేశంలో అధికాపార్టీగా ఉన్న ఏకైక బీజేపీ ప్రభుత్వం కర్నాకట ఎన్నికల ఫలితాలతో తుడిచిపెట్టుకు పోయిందన్నారు. విభజన అంశాలను పక్కనబెట్టిన మోదీ పట్ల ఆంధ్రప్రదేశ్‌లోనూ వ్యతిరేకత మెండుగా ఉందన్నారు. నల్లచట్టాలు అమలుచేయాలనుకునే ప్రయత్నంలో దేశవ్యాప్తంగా రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో మోదీ ప్రభుత్వం మెట్టుదిగిందన్నారు. ఇక పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ సిలెండరు ధరల ప్రభావం కూడా కర్నాటక అసెంబ్లీ ఎన్నికలపై చూపిందన్నారు. ఈ 8ఏళ్ల కాలంలో వీటిని విపరీతంగా బీజేపీ ప్రభుత్వం పెంచిందన్నారు. మోదీపై ఉన్న వ్యతిరేకత చూస్తే రానున్న లోకసభ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు కూడా బోణికొడతారని ఆయన ధీమా వ్యక్తంచేశారు. మొత్తంమీద కర్నాకట ఎన్నికల ఫలితాలను కాంగ్రెస్ వైపు మొగ్గుచూడం తాము స్వాగతిస్తున్నామని వెంకటసుబ్బారెడ్డి వెల్లడించారు.

డీఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుమంత్ కుమార్, ఏఐసీసీ మెంబర్ బండి జకరయ్య కడప డిఎస్పీ కార్యాల యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.ఎస్.పి ఎండి షరీఫ్‌ని కలిసి పూల బొకేలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వంశీ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి బొజ్జ తిరుమలేష్, కాంగ్రెస్ కార్యకర్త రత్నకుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు గృహోపకరణాలు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల రూరల్: స్థానిక వికలాంగుల కార్యాలయంలో ఆదివారం దివ్యాంగులకు గృహోపకరణా లను పంపిణీ చేశారు. అంతర్జాతీయ మాతృదినోత్సవం పురస్కరించుకుని వాసవిక్లబ్, విద్యాధరి పాఠశాలలు సంయు క్తంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దివ్యాంగులకు చేయూతనందించిన వాసవిక్లబ్, విధ్యాధరి పాఠశాల యాజమాన్యానికి వికలాంగుల నెట్‌వర్క్ తరుపున అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , వాసవి క్లబ్ అధ్యక్ష, కోశాధికారులు నాగభూషణం, చంద్రమౌళి, క్లబ్ పూర్వాధ్యక్షులు మేడం దినేష్ గుప్తా, వాసవి క్లబ్ శ్రేయోభిలాషి కన్వీనర్ పబ్బతి దక్షిణామూర్తి, విద్యాధరి పాఠశాల డైరెక్టర్ భాను ప్రకాష్, హెడ్మాస్టర్లు తల్లం ప్రభాకర్, అంకన్న , వికలాంగుల సంఘ కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటసుబ్బయ్య, సునీల్, బషీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కువైట్ పర్యటనలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కువైట్ పర్యటనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కడప నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అమీర్‌బాబుతో భేటీ అయిన కువైట్ దేశానికి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు రాష్ట్రాలో పార్శీరమిక అభివృద్ధి అంశాలపై చర్చించడం జరిగింది. కువైట్‌కు సంబంధించిన పారిశ్రామిక విషయాలపై వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం అమీర్‌బాబుని, గోవర్ధన్ రెడ్డిని కువైట్ దేశానికి చెందిన అబ్దుల్ అజీస్ ఆల్ హోసవి, ఫహద్ ఆల్ హోసవి, ఖాలిద్ అల్ హోసవి, అబ్దుల్ రెహమాన్ ఆల్ దోసారిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రహమతుల్లా షేక్, ముస్తాక్ ఖాన్, ఖదీర్ బాషా షేక్, సయ్యద్ అలీ, విజయ్ కుమార్ చౌదరి పాల్గొన్నారు.

ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని పడమర ఆంజనేయస్వామి దేవాలయం నందు హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఆలయ కమిటీ ఛైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, ఆహ్వానం మేరకు పులివెందుల పట్టణ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయర్స్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు వారిని శాలువాలతో సత్కరించినారు హనుమజ్జయంతి వేడుకల ను పురస్కరించుకుని టీచర్ చలమా రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పొట్టిపాటి మాధవాచారి, మల్లికార్జున శెట్టి, నంగి సోమేశ్వరమ్మ, కౌన్సిలర్ కిషోర్ కుమార్, భక్తులు టీచర్ చలమారెడ్డి ,దశరథరామిరెడ్డి, చక్రధర ఆచారి, సోపాల వీర, ప్రతాప్ భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

అచ్చెనాయుడును కలిసిన లక్ష్మీరెడ్డి, మన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టిడిపి నాయకులు కడప జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ అలంకాన్‌పల్లె లక్ష్మీ రెడ్డి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడును ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఆదివారం ఆయన మాట్లా డుతూ జిల్లాలో జరిగే సమాచారాన్ని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగిన పరిణామాలు మనం చూసాం కదా విచ్చలవిడిగా దొంగ ఓట్లు ఎక్కించడం వాలంటరీ వ్యవస్థ ద్వారా ఓటర్లను ప్రలోభాలను పెట్టడం వీటన్నింటినీ మనము రాబోయే ఎన్నికల్లో అధిగమించే విధంగా ముందుకెళ్లాలని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ కొరకు విస్తృతంగా పోరాటాలు చేయవలసి వస్తుందని సూచించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న దౌర్జన్యం, అన్యాయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్మోహన్ రెడ్డి, జయరాం రెడ్డి పాల్గొన్నారు.

వెలుగు షాపింగ్ రూములకు పేరుకుపోయిన బకాయిలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీ కార్యాలయం దగ్గర్లో ఉన్న వెలుగు షాపింగ్ కాంప్లెక్స్ రూములను మహిళలు ఆర్థికంగా ఉండాలని వెలుగు (మహిళల ఆర్థిక రుణాలతో) 4 షాపింగ్ కాంప్లెక్స్ రూములను ఏర్పాటుచేయడంతో వాటిని రెంటుకు నెలకు రూ.2వేల చొప్పున బాడుగలకు అగ్రిమెంట్ ద్వారా 2సంవత్సరాల చొప్పున అగ్రిమెంట్ చొప్పున వెలుగు సిబ్బంది ద్వారా రాయించుకోవడం జరిగిందని, ఇప్పటికి ఆ రూములను రూ.4లక్షల వరకు బకాయిలు పేరుకుపోయిన రెంటుకు తీసుకున్న యాజమాన్యాలు మాత్రం స్పందించకపోవం, ఇప్పటికే నాలుగు సార్లు నోటీసులు జారీ చేసిన ఎలాంటి స్పందన లేదని ఈ విశయంపై అధికారుల దృష్టికి మండల ప్రజాప్రతినిధులతో పాటు ఎమ్మెల్యే దృష్టికి కూడ మండల సర్వసభ్య సమావేశంలో కూడ తీసుకువెల్లడం జరిగిందని వెలుగు ఏపీఎం ప్రకాష్‌రావు పేర్కొన్నారు. ఇప్పటికే అనేకమార్లు నోటీసులు జారీ చేసినా వారు స్పందించడం లేదని ఇప్పటికైన యాజమాన్యాలు మహిళలు ఆర్థికంగా ముందుకు వెళ్లాలనే లక్ష్యంతోనే రూములు అప్పట్లో నిర్మాణం చేయడం జరిగిందని, ఆ రూములకు కూడ బాడుగ తక్కువ అని అన్నారు. ప్రస్తుతం రూములు ఖాళీ అయితే మరమ్మత్తు పనులు చేపట్టి టెండర్ల ద్వారా కాని ఇవ్వడం జరుగుతుందని వెలుగు అధికారి తెలిపారు.

డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వినోద్‌కుమార్

విశాలాంధ్ర-పులివెందుల రూరల్: పులివెందుల పోలీస్ సబ్ డివిజనల్ డీఎస్పీగా వినోద్ కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టా రు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణపై ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. మట్కా, జూదం, నాటుసారా, ఎర్రచందనం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తి స్థాయిలో అణచివేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ శాంతియుత జీవనం సాగించాలన్నదే పోలీస్‌శాఖ ధ్యేయమన్నారు. అసాంఘిక కార్యకలాపాలను తుదముట్టించేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-తొండూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వపు విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. 1986-87 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులందరూ 35సంవత్సరాల తర్వాత ఒకేచోట చేరి వారి అనురాగాలను, ఆప్యాయతలను పంచుకుంటూ అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సదీర్ఘకా లం తర్వాత సమావేశమైన వారందరూ వివిధ రంగాలల్లో స్థిరపడిన ఉద్యోగ విషయాలు, వారి జీవన ప్రమాణాలు , వారి ఆరోగ్య క్షేమ సమాచారాలు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా గురువులను వారు ఘనంగా సన్మానించారు.

ఐటిఐలో దరఖాస్తుల ఆహ్వానం

వివాలాంధ్ర-వేంపల్లె: స్థానిక కందుల ఓబులరెడ్డి చారిటబుల్ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ)లో ధరఖాస్తులను ఆహ్వానించినట్లు ప్రిన్సిపల్ ప్రసాదరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమ సంస్థలో ఎలెక్ట్రానిక్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, ప్లంబర్, వెల్డర్ కోర్సులు ఉన్నాయన్నారు. వెల్డర్, ప్లంబరు కోర్సుకు 8వ తరగతి చదివి ఉండాలని, మిగిలిన వాటికి 10వ తరగతి పాసై ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్, పాస్‌పోర్టు సైజు, కుల ధ్రువీకరణ పత్రం తదితర వాటిని జూన్ 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కథలు ఆలోచనలకు పదును పెడతాయి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పౌరగ్రంథాలయ శాఖ ఆదేశాల మేర కు పట్టణం లోని రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో ఆదివారం ముఖ్య అతిథిగా రచయిత డి.కె చదువుల బాబు పాల్గొన్నారు. విధ్యార్థుల కు కథా రచన మెలకువల గురించి వివరించారు. తాను రాసిన దొంగ ఎవరు? విజయ రహస్యం, అత్తరు దొంగ మొదలగు కథలను చెప్పారు. ప్రశ్నించడం ద్వారా విద్యార్థుల అవగాహణను పరీక్షించారు. కథలను చెప్పించారు, కథలు తార్కిక ఆలోచనలకు పదును పెడతాయని, పాఠకుల ఆలోచనతీరును దానికనుగుణం గా మన ప్రవర్తనను సరైన దిశలో మలుచుకొనే సూత్రాలను కథలు తెలియజేస్తాయని, లోక విజ్ఞానాన్ని కల్గిస్తాయని భావిభారత పౌరులు ఆచరించవలసిన నీతిని సమస్యలను ఎదుర్కోవడానికి గల యుక్తిని, ఒత్తిడిని జయించగల శక్తి కల్గిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు విద్యావతి, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, రెహ్మాన్ ఖాన్, శారద విధ్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నాప్కిన్, టవల్స్, కిచైన్లు పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మాతృ దినోత్సవ సందర్భంగా ఆదివారం స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తల్లులకు పాదాభివందనం కార్యక్రమం చేపట్టారు. మాతృ దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు తల్లిని గౌరవించి పాదాభివందనం చేయడం మంచి సంస్కృతి అని, మన సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోతున్న తరుణంలో ఆలయ అధ్యక్షుడు తులసి సురేష్‌బాబు ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తెలియజేసిన మదర్ థెరెసా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి అందించిన సహకారంతో ప్రగతి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క తల్లులకు నాప్కిన్ టవల్, బ్రియాన్స్ హాస్పిటల్ కీ చైను ప్రోత్సాహకంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు తులసి సురేష్ బాబు, జనార్దన్, శ్రేష్టి తల్లిదండ్రులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని పోలేరమ్మ గుడి వద్ద ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. ఉదయం తెల్లవారుజామున నుండే పంచముఖ ఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. పాతూరు సమీపంలో ఉన్న తాండ వద్ద ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేకపూజలు, మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. తోట్లపల్లెలో ఉన్న ఆంజనేయస్వామి గుడి వద్ద కూడా ప్రత్యేకపూజలు నిర్వహించి గ్రామోత్సవం కార్యక్రమం చేశారు. వాడవాడలా పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజలు, భజన కార్యక్రమా లను ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



నేడు "స్పందన" కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 15 న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఏ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శరవేగంగా జగనన్న ఇళ్ల నిర్మాణాలు

- పేదల ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలో నాలుగో స్థానంలో అన్నమయ్య జిల్లా
- ఇంతవరకూ 20,946 ఇళ్లు పూర్తి - వివిధ దశల్లో 52,490 ఇళ్లు
- 502లేఅవుట్లలో చేపట్టిన నిర్మాణాలు-రూ.606.01 కోట్ల బిల్లులు చెల్లింపు
- మరింత వేగంగా నిర్మాణాలు చేపట్టడానికి ప్రతి శనివారం 'హౌసింగ్ డే'

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో పేదల సొంతింటి కల సాకారమవుతోంది. అన్నమయ్య జిల్లాలో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. జిల్లాలో 502 లేఅవుట్లలో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. సొంత స్థలం కలిగిన వారు ప్రభుత్వం సాయంతో ఇళ్లు నిర్మించుకుంటున్నారు. ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసుకుని సొంతింటికి చేరి తమ కల నేరవేరిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 502 లేఅవుట్లుగా చేసి 79,661 మందికి ఇళ్లు మంజూరు చేశారు. అందులో 73,436 మంది లబ్ధిదారులు రిజిస్ట్రార్ చేసుకున్నారు. ఇంకా 5898 మంది లబ్ధిదారులు రిజిస్ట్రార్ చేసుకోవాల్సి ఉంది. ఇంతవరకు 20,946 వేల ఇళ్లు పూర్తి చేయగా వాటిలో 20,946 వేల వరకు గృహ ప్రవేశాలు జరిగాయి. ఇళ్ల నిర్మాణంలో అన్నమయ్య జిల్లా ఉత్తమ పనితీరుతో రాష్ట్రంలోనే నాలుగవ స్థానంలో నిలుస్తోంది.

పుంజుకున్న నిర్మాణాలు: ప్రస్తుతం వర్షాలు లేకపోవడం, వాతావరణం కూడా సహకరిస్తుండటంతో ఇళ్ల నిర్మాణాలు పుంజుకున్నాయి. 'నవరత్నాలు%-- %పేదలందరికీ ఇళ్లు' పథకం కింద ప్రభుత్వం ఇళ్లకు కనీస మౌలిక సదుపాయాలు కరెంటు, నీటిసరఫరా కనెక్షన్లు ఇప్పటికే ఇచ్చారు. మిగిలిన ఇళ్లకు ఇస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా శ్లాబ్, సన్‌డైన్, బేసిమెంట్ తదితర దశల నిర్మాణాల్లో 52,490 ఇళ్లు ఉన్నాయి. ఎస్.ఎస్ దశలో 938, బిలో బేస్‌మెంట్ లెవెల్ 20,294, బేస్‌మెంట్ లెవెల్ 21,177, ఇళ్లు ఉన్నాయి. రూఫ్ లెవెల్లో 6899, స్లాబ్ లెవెల్లో 3,182 ఇళ్లు ఉన్నాయి. కలెక్టర్ గిరీషా పిఎస్ జిల్లాలోని జగనన్న లేఅవుట్‌లో ఇళ్లు నిర్మాణం వేగంగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఎప్పటికప్పుడు హౌసింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. త్వరలో పెద్ద ఎత్తున గృహప్రవేశలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

రాజంపేటలో శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు: రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో బ్రాహ్మణపల్లి, ఊటుకూరు, మిట్టమీద పల్లి, రూరల్ ప్రాంతాలైన పోలి, పూల పుత్తూరు తదితర ప్రాంతాలలో లబ్ధిదారులు జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేస్తున్నారు. అధికారులు లబ్ధిదారులకు లే అవుట్ లలో అన్ని వసతులను సకాలంలో సమకూర్చడంతో లక్ష్యం పరుగులు పెడుతోంది. ఇప్పటికే త్రాగునీరు, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

రోజువారీ లక్ష్యాలు ఇస్తున్నాం: కలెక్టర్ గిరీష

ఇళ్ల నిర్మాణాలు మరింత వేగంగా చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం. మండలాల వారీగా రోజువారీ లక్ష్యాలను ఇస్తున్నాం. వెనుకబడిన మండలాలపై ప్రత్యేకదృష్టి పెడుతున్నాం. స్వయంగా వెళ్లి నిర్మాణాలు ఆలస్యం అవడానికి కారణమైన సమస్యల్ని తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నాం. హౌసింగ్ డే రోజున పథకంతో ముడిపడి ఉన్న అధికారులు రెండు లేఅవుట్‌లు సందర్శించాల్సి ఉంటుంది. నిర్మాణం పూర్తి చేసిన ఇళ్ల లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకుంటున్నారు. లేఅవుట్లలో మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం.

బలోరా ఢీ- బాలుడికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర -గుర్రంకొండ: బొలెరో వాహనం బాలునికి ఢీకొనడంతో బాలుని పరిస్థితి విషమంగా ఉన్నది పోలీసుల కథను మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రము కొండకు చెందిన హమీద్ కుమారుడు అర్ఫాన్ 8 సంవత్సరాలు రాత్రి బొలెరో వాహనం సంఘ సముద్రంలో బాలుడికి ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరింత బాలునికి ఆరోగ్యం చిందించడంతో తిరుపతికి తరలించారు. తలకు బలమైన గాయాలు కావడంతో రుయాలో చికిత్స అందిస్తున్నారు.

ఆదిపరాశక్తి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సుండుపల్లె : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నేత యర్రపురెడ్డి అజయ్ రెడ్డిని ఈడిగపల్లి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రానికి సమీపంలోని ఈడిగపల్లెలో వెలసిన ఆదిపరాశక్తి తిరుణాల సందర్భంగా శనివారం రాత్రి పల్లె పొలిమేర నుండి బాణాసంచాలతో ఘనస్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు, మహిళలు అజయ్ రెడ్డిని పూలమాలలతో స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన యువకులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా సంయుక్త కార్యదర్శి యర్రపురెడ్డి ఆరంరెడ్డి, యర్రపురెడ్డి ఆనంద రెడ్డి, యర్రపురెడ్డి చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల కేంద్రంలోని ఆరెమ్మ తల్లి ఆలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి యర్రపురెడ్డి ఆరంరెడ్డి, జిల్లా అధికారి, రెడ్డిచర్ల ధనుంజయ, శ్రీధర్ రెడ్డి, బీసీ నాయకులు మునిస్వామి, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ మనస్సు తియ్యనిది

విశాలాంధ్ర-పీలేరు: అమ్మ మనస్సు తియ్యనిదని మాతృ దినోత్సవ.సందర్భంగా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు. ఎస్ బోదేశవల్లి తెలిపారు.స్థానిక ప్రభుత్వ హాస్పిటల్. నందు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు. ఎస్ బోదేశవల్లి అధ్యర్యంలో మాతృ దినోత్సవ. సందర్భంగా. ఆయన మాతృమూర్తి హసీనాబి. కుమార్తె చాందినిల జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రి నందు గల పేషంట్ లకు. సుమారు.200. మందికి పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్. రాష్ట్ర అధ్యక్షులు. బోదేశవల్లి. వారి కుటుంబ సభ్యులు. మరియు ఆటో డ్రైవర్లు శ్రీనివాసులు రెడ్డి,సాహుల్. హబీబ్, కోటబాబు, ముబారక్.రెడ్డి, రామాచారి తదితరులు. పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మోడీ శివయ్య కుమార్తె శివకళ్యాణి వివాహం ఆదివారం ఉదయం ఓబులవారిపల్లి మండలంలోని మంగపేట నీరుంపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగింది. అంగన్వాడి యూనియన్ అన్నమయ్య జిల్లా కోకన్వీనర్ నంద్యాల సరోజమ్మ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, మండల కార్యదర్శులు దార్ల రాజశేఖర్ (కోడూరు), చింతలపూరి నాగమ్మ (ఓబులవారిపల్లి), రాజుబోయిన సెల్వం కుమార్ (పుల్లంపేట) తిప్పన ప్రసాద్ (చిట్వేల్), వెంకట్ రెడ్డి, కోడూరు మండల సహాయ కార్యదర్శి గంగాపూరి సుధాకర్, టిడిపి, వైసిపి, బిజెపి, సిపిఎం, కాంగ్రెస్, ఎపిఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులు శివకళ్యాణి, శ్రీనివాసుల వివాహానికి హాజరై అక్షింతలు వేసి ఆశీర్వాదించారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -రామసముద్రం: మండలంలోని ఎలకపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయములోహనుమాన్ చాలీసా, ద్వాదశాక్షర మంత్రము, అష్టోత్తరములుతో భక్తిశ్రద్ధలతో హనుమంతుడిని పూజించారు అర్చకులు శంకరాచారి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆకు పూజ, వడమాల పూజ వంటి తదితర పూజలతో స్వామి వారిని అర్చించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. హరికథ నాటకాలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కొంతమంది భక్తులు దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలకు విరాళాలు అందించడానికి ముందుకొచ్చారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - రామాపురం : రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి గురువారం చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని రామాపురం మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగలం పాదయాత్ర గురువారం వంద రోజులు పూర్తి కావడంతో ఆయనకు మద్దతుగా రమేష్ కుమార్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు. లోకేష్ బాబు పాదయాత్రకు సంఘీభావంగా రాయచోటి పట్టణం అన్నమయ్య సర్కిల్ నుంచి మాసాపేట తానా చెక్ పోస్ట్ మదనపల్లి రోడ్డు కొత్తపేట మీదుగా బస్టాండు నేతాజీ సర్కిల్ వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుంది నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు కుటుంబం సభ్యులందరూ ఈ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి మండల నాయకులు బాబు యశోదర పాల్గొన్నారు.

జూనియర్ సాఫ్ట్ బాల్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర -సుండుపల్లె : ఈనెల 26, 27, 28 తేదీల్లో అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం సుండుపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు కడప జిల్లా జట్టును ఆదివారం సుండుపల్లి ప్రభుత్వ పాఠశాల క్రీడామైదానం నందు కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. జూనియర్ బాల బాలికల జట్లను 16 మంది సభ్యులు చొప్పున ఎంపిక చేసి, స్టాండ్ బై గా ప్రతి జట్టుకు నలుగురుని ఎంపిక చేశారు. ఉమ్మడి కడప జిల్లా నుండి దాదాపు 100 మందికి పైగా క్రీడాకారులు ఈ ఎంపిక హాజరై తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఎంపికైన వారు సోమవారం నుండి జరిగే శిక్షణ శిబిరానికి హాజరవుతారని, అలాగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సీఈవో ప్రసాద్ తెలియజేశారు. సేలక్షన్ కమిటీ సభ్యులుగా వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ సుబ్బారెడ్డి, జాయింట్ సెక్రెటరీలు జేసునాద్ రెడ్డి, జగదీశ్వరయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీ రవీందర్ రాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ సభ్యులు గంగులయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు నీలకంఠ, అబ్దుల్లా, సుబ్రహ్మణ్యం, ప్రమీల, రవీందర్ రాజు, సీనియర్ క్రీడాకారులు శ్రీను, నాగార్జున, కళ్యాణ్, సూరిబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రభంజనం సృష్టించిన కాంగ్రెస్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఊహించని ప్రభంజనం సృష్టించిందని పిసిసి డెలిగేట్ కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లీలా శ్రీనివాస్ కొండేటి పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాన్ని పురస్కరించుకొని ఆదివారం కె. బుగుడుగుంటపల్లి లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు విజయోత్సవ సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా లీలా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసాధారణ రీతిలో అఖండ విజయాన్ని సాధించిందన్నారు. హస్తం వికాసంతో కమలం వాడిపోయిందన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితంగా కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందన్నారు. 2024 లో కర్ణాటక ఫలితాలు పునరావృతం అవుతాయన్నారు.ఓబులవారిల్లి మండల అధ్యక్షులు తెల్లపాటి సత్యనారాయణ, పెనగలూరు మండల అధ్యక్షులు ఓబులేసు, కడప అన్నమయ్య జిల్లాల సమత సైనిక్ దళ్ అధ్యక్షులు చౌడవరం సుబ్బనరసయ్య, కడప జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దాసరి సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ నాయకులు బొమ్ము చంగయ్య, అనసాపురం వెంకటరమణ, సింగమాల వెంకటేశ్వర్లు, బైసాని కిరణ్, పులి వెంకటేశ్వర్లు, దేవరపల్లి మధు తదితరులు కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలలో పాల్గొన్నారు.

కతీబ్‌లు ఆర్థిక రాజకీయంగా అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర -గుర్రంకొండ: పట్టణంలోని మహమ్మదీయ మసీదు లో ఆదివారం కతీబ్ వంశీయులు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఆగామోహద్దీ న్ ఆధ్వర్యం లో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఆగాముద్దీన్ మాట్లాడుతూ ఖతీబ్ కుటుంబాలలో పేద మధ్యతరగతి లో ఉన్న విద్యార్థులు విద్యాపరంగా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని అలాగే సంఘం ద్వారా పేద కుటుంబాలకు ఆదుకుంటామని రాబోయే రోజులలో సంఘం మరింత బలపరిచి సేవా ధార్మిక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు మండలంలో ఉన్న ఖతిబ్ ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూసుకునే బాధ్యత సంఘంపై ఉందని తెలిపారు ఏ సమస్య అయినా పదిమంది ఐక్యతతోనే సాధించుకోవచ్చని ఆ విషయాన్ని గుర్తుపెట్టుకొని సంఘాన్ని మరింత బలోపేతం చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముస్తఫా సాహెబ్ ఉపాధ్యక్షులు గయాజ్ సభ్యులు కలీం, అమిర్జాన్,సద్దాం హుస్సేన్, షామీర్, నజీర్అహ్మద్ పాల్గొన్నారు.

మన జన్మకు అమ్మే మూలం: షాహీన్ షా

విశాలాంధ్ర-పీలేరు: అమ్మ.మన జన్మకు మూలమని మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు షాహీన్ షా మంచి కితాబు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మనకు ప్రాణం పోసిమన సంతోషంలో తన సంతోషాన్ని వెతుక్కుంటూ మనకు వెన్నంటి నిలిచి వెలకట్టలేని ప్రేమకు నిదర్శనంగా నిలిచేదే అమ్మ.మన జన్మకు మూలం.అమ్మ.మన భవిష్యత్తుకు ఆధారం.. అమ్మ.సకల జగత్తుకు జీవాధారం అమ్మ.మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం ఘనంగా దాదాపు 50 మందికి, నిరుపేదలకు సోమల రమణ ఆర్థిక సహాయంతో, మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సోమల రమణ మరియు మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ కోశాధికారి షాజహాన్, ప్రధాన కార్యదర్శి పటాన్ సయ్యద్ భాష,వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, ఆఫీస్ ఇంచార్జ్ జావిద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకొంటున్న సందర్భంగా నేడు సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేయలని పీలేరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి టీడీపీ శ్రేణులు,నాయకులు,నేతలు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఈ సంఘీభావ పాదయాత్రకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. నేడు సోమవారం సాయంత్రం 4 గంటలకు పీలేరు టౌన్ చిత్తూరు రోడ్ మోడల్ కాలనీ విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర నుండి ప్రారంభిస్తారని పీలేరు మండలం లోని తెలుగుదేశం పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు,వార్డు కమిటీ సభ్యులు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు, ఏజెంట్లు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అందరూ పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయలని తెలిపారు.

అమ్మవారు భూములు వెలికి తీసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తాం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : అనంతపురం గంగమ్మ తల్లి భూములు వెలికి తీసేంతవరకు గంగమ్మ తల్లి సాక్షిగా ఉద్యమాలు కొనసాగుతూనే ఉంటాయని గంగమ్మ భూముల పరిరక్షణ కమిటీ సభ్యులు కొండూరు వెంకటరామ రాజు ఓ కన్వీనర్ చెంచర్ల ఆంజనేయులు విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు ఎస్సార్ ఆంజనేయ రెడ్డి ఉపాధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. లక్కిరెడ్డి పల్లె తాసిల్దార్ కార్యాలయం ఎదుట 12 రోజు లుగా చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం 13వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ కి అలాగే ర్యాలీగా వెళ్లి మూడు రోడ్ల కూడలి వద్ద వినాయకుడికి అమ్మవారి భూములు కాపాడాలని వినతి పత్రాలు సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని రోజుల నుంచి విశ్వహిందూ పరిషత్ భక్తులు నాయకులు ప్రజాప్రతినిధులు ఉద్యమాలు చేస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు .అమ్మవారి భూములు ఆలయ స్థలం వెలికి తీసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తామని వారి హెచ్చరించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అమ్మవారి భూమిపై ఆరా తీయాలని వారి కోరారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం సంబేపల్లిలోని శ్రీ సీతారామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి పుట్టినరోజు అయిన వైశాఖ బహుళ దశమి పురస్కరించుకొని స్వామివారి మూలవిరాట్ కు అర్చన అభిషేక సింధూరభిషేక తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా, సుందర కాండ ను భక్తులు పారాయణం చేశారు. భక్తజనులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాన్ని సంబేపల్లి పురవీధుల్లో మంగళ వాయిద్యాల మధ్య భక్తిజనులు ఊరేగించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు .ఆంజనే ఆంజనేయ స్వామి కరుణకటక్షలతో లోకమంతా సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాల తో ,సుఖసంతోషాలతో,సిరిసంపదలతో జీవించాలని పూజలు నిర్వహించారు.

చౌడేశ్వరీ గుడి నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి శ్రీ చౌడేశ్వరి దేవి గుడి కమిటి రాష్ట్ర తొగట వీర క్షత్రియ సేవ సంగం అధ్యక్షుడు మొదెం వీరాంజనేయ ప్రసాద్ పరిష్కరించారు. ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ చౌడేశ్వరి గుడి నూతన కమిటి నియామకం జరిగింది. గుడి అధ్యక్షుడు మార్కాపురం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సిబ్యాల విజయభాస్కర్, ట్రెజర్ బొమ్మల వెంకటరత్నం, గౌరవ అద్యక్షుడు పురం బాలాజీ,మరియు ఉద్యక్షులు,కార్యవర్గ సభ్యులు నియమించారు. రాష్ట్ర తొగట వీర క్షత్రియ సేవ సంగం అధ్యక్షుడు మొడెం వీరాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ గుడిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని వారు కోరారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం లక్ష్మీపురం లో పసుపులేటి నాగేంద్ర నూతన గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వైభవంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని బోయినపల్లి గ్రామంలో మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్నటువంటి శ్రీ చౌడేశ్వరి ఆలయంలో ఆదివారం వైభవంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. బోయినపల్లి గ్రామానికి చెందినబొమ్మిశెట్టి జయరామయ్య వారి తల్లిదండ్రులు అయినటువంటి బొమ్మిశెట్టి నారాయణయ్య చిన్నక్క ల జ్ఞాపకార్థం ఆలయంలో సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గత మూడు రోజుల నుంచి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కల్లె మణి, బొమ్మిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక హెూమాలు, అభిషేకాలు, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించి ఈరోజు వైభవంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులుఆధ్వర్యంలో వేద పండితులు వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం మధ్యాహ్నం సమయంలో ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బోయినపల్లి గ్రామస్తులతోపాటు రాజంపేట చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో బోయినపల్లి గ్రామంలో ప్రత్యేక పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి వెంకటేశు, బొమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు కల్లె మణి, కమిటీ సభ్యులు కుండా పెద్దదాసు, అక్కినేనికుంట్ల సుబ్బరాయుడు, సుంకర జయరామయ్య, మడక మునయ్య, మోతుకూరి సుధా, యజ్ఞం శ్రీహరి, మోతుకూరి రామయ్య, మేస్త్రి రాజు, టైల్స్ రాజా, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర-రామాపురం : రాయచోటి - వేంపల్లి ప్రధాన రహదారిలోని రామాపురం మండలం. కుమ్మరి పల్లె పంచాయతీ పరిధిలోని .సబ్ స్టేషన్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు టైరు పగిలి చెట్టుకు ఢీకొని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమ్మడిశెట్టి మునిస్వామి (59) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో నలుగురికి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథను మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉమ్మడిశెట్టి మునిస్వామి అన్నమయ్య జిల్లా రాయచోటి రామాపురం చెందినవాడని ఈయన రామపురం మండలం నల్లగుట్ట పల్లి పంచాయతీ బీసీ కాలనీ లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నడు. తన భార్య కూతురు అల్లుడు పిల్లలతో గండి ఆంజనేయ స్వామిని దర్శించుకుని కెఎ03 ఎన్‌బి 7079 నెంబర్ గల కారులో తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యానికి రాగానే కుమ్మరపల్లి సబ్ స్టేషన్ వద్దకు సమీపంలోకి రాగానే కారు టైరు పగిలి చెట్టుకు ఢీకొంది. ఈ సంఘటనలో మునిస్వామి అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలతో ఉన్న లక్ష్మీకాంతమ్మ. శ్రావణి. పిల్లలు బావేష్ సూర్యం లకు తీవ్ర గాయాలయ్యాయి. మృతిని అల్లుడుకారు తోలుతున్న ఆయన అల్లుడు సత్యనారాయణ కు ఎలాంటి గాయాలు లేవు సంఘటన స్థలానికి రామపురం పోలీసులు చేరుకొని గాయపడిన వారిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి మృతుని కూడ శవపరిచకై తరలించారు. తీవ్రగాయాలతో ఉన్న ఆ నలుగురిని మెరుగైన వైద్యం కోసం తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.